



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 157 సోమవారం 9-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## త్వరలో మరో ముగ్గురికి పదవులు

**మల్‌రెడ్డికి అప్పుడు అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తాం**

**ఈసారి కుల సమీకరణలతోనే ఆయనకు చోటు దక్కలేదు**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్**



**చాదర్‌ఘాట్, జూన్ 8:** త్వరలో చేపట్టే క్యాబినెట్ విస్తరణలో మరో మూడు మంత్రి పదవులు భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. ఈసారి మంత్రివర్గ విస్తరణలో కుల సమీకరణాల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి చోటు దక్కలేదని.. వచ్చేసారి ఆయనకు చోటు కల్పించే ప్రయత్నం చేస్తామన్నారు. మంత్రి పదవికి దక్కకపోవ డంతో అసంతృప్తికి గురైన మల్‌రెడ్డి రంగారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్న విషయం తెలిసి మహేశ్ గౌడ్‌తోపాటు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం రాత్రి హుటాహుటిన మలక్‌పేట తిరుమలహిల్స్‌లోని ఆయన నివాసానికి వచ్చి బుజ్జగించారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డితో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు మూడు స్థానాలతోనే క్యాబినెట్ విస్తరణ జరిగిందని మహేశ్ గౌడ్ చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని అధిష్ఠానానికి కూడా వివరించా మన్నారు. రాష్ట్రంలోని 40 శాతం జనాభా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే ఉంటుందని, భవిష్యత్తులో ఈ జిల్లాలకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు.

# మాగంటికి కన్నీటి వీడ్కోలు

**ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే**

- నివాళులర్పించిన సీఎం రేవంత్, భట్టి, నేతలు - కన్నీటి పర్యంతమైన మాజీ సీఎం కేసీఆర్
- ఆస్పత్రి నుంచి మహాప్రస్థానం వరకు - మాగంటి కుటుంబం వెంట కేటీఆర్, హరీశ్
- మాగంటి కుమారుడి వెంట ఉన్న హిమాన్షు - చివరి చూపుకోసం భారీగా తరలివచ్చిన
- బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు - అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు



**హైదరాబాద్ జూన్ 8 :** జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (62) కన్నుమూశారు. ఈ నెల 5న మధ్యాహ్నం తీవ్ర గుండెపోటుతో గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున 5.45 గంటలకు తుదిశ్వాస విడిచారు. మాగంటి గోపీనాథ్‌కు భార్య, ముగ్గురు పిల్లలు వాత్సల్యనాథ్, అక్షర నాగ, దిశిర ఉన్నారు. ఆయన మృతి విషయం తెలిసి బీఆర్ఎస్ శ్రేణులు, అనుచరులు, మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన భార్య శైలిమ, తనయుడు హిమాన్షు, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పలువురు పార్టీ నేతలు, అభిమానులు ఆస్పత్రికి చేరుకున్నారు. మాగంటి భౌతికకాయాన్ని ప్రత్యేక వాహనంలో మాదాపూర్ వసంత హైట్స్‌లోని స్వగృహానికి తీసుకెళ్లారు. మాగంటి గోపీనాథ్ చివరి చూపుకోసం నేతలు, ప్రముఖులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చారు. మాగంటి భౌతికకాయానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి, పొన్నం, తుమ్మల, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, సినీనటుడు మాగంటి మురళీమోహన్, ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణితోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నేతలు నివాళులు అర్పించారు. నేతలు, అభిమానులు సందర్శన అనంతరం ఆదివారం సాయంత్రం గోపీనాథ్ అంతిమయాత్ర మొదలైంది. మాదాపూర్‌లో నివాసం నుంచి ప్రారంభమైన మాగంటి అంతిమయాత్ర మహాప్రస్థానం వరకు సాగింది. అక్కడ ప్రభుత్వ లాంఛనాలతో మాగంటి అంత్యక్రియలు జరిగాయి. చితికి గోపీనాథ్ కుమారుడు వాత్సల్యనాథ్ నిప్పంటించారు.

**కన్నీటి పర్యంతమైన కేసీఆర్**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఉదయం 11.30 గంటల సమయంలో మాగంటి నివాసానికి చేరుకుని భౌతికకాయం వద్ద నివాళి అర్పించారు. ఈ సమయంలో కేసీఆర్ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. మాగంటి కుమారుడు వాత్సల్యనాథ్‌ను దగ్గరికి తీసుకొని ఓదార్చారు. తర్వాత ఇంటి లోపలికి వెళ్లి మాగంటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాగంటి ఎంతో కష్టపడి ఎదిగారని, సౌమ్యుడిగా, ప్రజానేతగా పేరుపొందారని, ఆయన మరణం తీరని లోటని కేసీఆర్ పేర్కొన్నారు.

## 20న ఎల్బీ స్టేడియంలో యోగా వేడుకలు

**- ఎమర్జెన్సీకి 50 ఏళ్లు నిండిన సందర్భంగా యువతకు అవగాహన కార్యక్రమాలు: కిషన్‌రెడ్డి**



**బర్కత్‌పుర, జూన్ 8 :** యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐక్యరాజ్య సమితి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించి పదేళ్లు నిండుతున్న సందర్భంగా ఈ నెల 20న ఎల్బీ స్టేడియంలో యోగా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. యోగా వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని అన్నారు. 20న ఉదయం 5 గంటలకు నిర్వహించే వేడుకల్లో అందరూ భాగస్వాములు కావాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో యోగా వేడుకల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని ప్రకటించి 50 ఏళ్లు నిండుతున్న సందర్భంగా నాటి చీకటి రోజుల వాస్తవాలను, ప్రజలు పడిన ఇబ్బందులను నేటి యువతకు తెలియజేయడానికి విస్తృతంగా సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమర్జెన్సీని వ్యతిరేకించిన జాతీయ వాదులను ప్రభుత్వం చిత్రహింసలకు గురిచేసి జైల్లో పెట్టిందని, ఆ చీకటి రోజులను ప్రజలు నేటికీ మరచిపోలేదని చెప్పారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 11 ఏళ్లు నిండుతున్న సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు.



**ముగ్గురితో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ.. ప్రమాణ స్వీకారం చేసిన నూతన మంత్రులు**

**రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా కార్యక్రమం**

**గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**హాజరైన సీఎం రేవంత్, మంత్రులు, పీసీసీ చీఫ్, శాసనమండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, నేతలు**

**9 నిమిషాల్లోనే ముగిసిన ప్రమాణ స్వీకారం**

**రేవంత్ క్యాబినెట్‌లో 14కు చేరిన మంత్రుల సంఖ్య**

**స్థానిక ఎన్నికల తర్వాత మిగిలిన 3 ఖాళీల భర్తీ!**


# తొలిసారి..తీన్మార్

**హైదరాబాద్, జూన్ 8:** సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వచ్చిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు జరిగింది. క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల్లో.. తొలి విడతగా మూడింటిని భర్తీ చేశారు. మూడు బెర్తులనూ తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారికే కట్టబెట్టారు. ఈ మేరకు ముగ్గురు కొత్త మంత్రులు ఆదివారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నూతన మంత్రులతో ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో.. గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి మంత్రులుగా ప్రమాణం చేశారు. మొదటిగా.. మంచిర్యాల జిల్లా చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డం వివేక్ ఇంగ్లిషులో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలుగులో ప్రమాణం చేశారు. ఒక్కొక్కరుగా పత్రాలపై సంతకం చేసి తొలుత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వద్దకు, అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి వద్దకు వెళ్లి కృతజ్ఞతలు తెలుపగా.. వారు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. పదవీ ప్రమాణ స్వీకారం చేసేందుకు మంత్రుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు చదివారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మజ్లిస్ శాసనసభాపక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్సీ కోదండరాం, డీజీపీ జితేందర్ తోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నూతనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన మంత్రుల కుటుంబసభ్యులు హాజరయ్యారు. కాగా, ముగ్గురు నూతన మంత్రుల ప్రమాణం కేవలం 9నిమిషాల్లోనే పూర్తయింది. మధ్యాహ్నం 12.13 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం.. 12.23 గంటలకే ముగిసింది. అయితే మంత్రుల ప్రమాణ స్వీకారానికి సంబంధించి రాజ్‌భవన్ ముద్రించిన ఆహ్వాన పత్రికల్లో కార్యక్రమం మధ్యాహ్నం 12.19 గంటలకు ఉంటుందని పేర్కొంది. కానీ, చెప్పిన దానికంటే 6 నిమిషాల ముందుగానే కార్యక్రమం మొదలైంది. కాగా, కొత్త మంత్రులకు సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు నూతన మంత్రులకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. వారితోపాటు శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న జాటో తు రాంచందర్‌నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగ్రవాదులు మళ్లీ తోకాడిస్తే


# విధ్వంసమే

**చెన్నై, జూన్ 8:** ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదని, ఉగ్రవాదులు మళ్లీ తోకాడిస్తే సర్వనాశనమేనని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హెచ్చరించారు. ఆదివారం తమిళనాడులోని మదురైలో జరిగిన బీజేపీ రాష్ట్ర నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో త్రివిధ దళాలు ఉగ్ర స్థావరాలను నాశనం చేశాయన్నారు. పాక్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను మన సైనికులు కూల్చివేశారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు తమిళనాడు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర రాజకీయాలపైనా అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాట వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు. అంతకుముందు అమిత్‌షా



మదురైలోని సుప్రసిద్ధ మీనాక్షి, సుందరేశ్వరర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# దేశంలో 6 వేలు దాటిన కొవిడ్ కేసులు



న్యూఢిల్లీ , జూన్ 8: దేశంలో కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా యాక్టివ్ కొవిడ్ కేసుల సంఖ్య 6వేల మార్కును దాటి 6,133కు చేరుకుంది. గత 48 గంటల్లోనే ఏకంగా 769 కొత్త కేసులు నమోదయ్యాయి. అలాగే గత 24 గంటల్లో 6 మరణాలు సంభవించాయి. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి మరణాల సంఖ్య 65కు చేరుకుంది. ఇక దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉంది. కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సంసిద్ధతను పరి?శీలించడానికి గాను మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోంది.

# ఘనంగా ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్ఆధ్యాత్మిక సేవా కార్యక్రమం

**మనిషిలో క్రూరత్వం పెరిగి మానవ జాతి మనుగడ ప్రమాదంలో పడుతోంది**

**మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆళ్ల రాజేష్**



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 8:**
స్ఫూర్తి కుటుంబం తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్ ఆధ్యాత్మిక సభా కార్యక్రమం ఘనంగా జరిగింది మానవతా రక్షతి రక్షితా:" నినాదంతో, మానవతా సమాజ స్థాపనే లక్ష్యంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో, వారి భక్తులు "స్ఫూర్తి కుటుంబం – తెలంగాణ" ట్రస్ట్ ఏర్పాటు చేసారు, పలు సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలోనే ట్రస్ట్ ఆధ్వర్యంలో, మహబూబాబాద్ పట్టణంలోని హస్తినాపురం ప్రాంతంలోని ఎస్.వి.ఎమ్ ఫంక్షన్ హాలులో, ' ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' పేరుతో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ ముఖ్య అథిదిగా పూర్వ సమితి సర్పంచి, మహర్షి స్కూల్ డైరెక్టర్ శ్రీమతి ఎమ్. సుధా అర్జున్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులనీ, మానవతా విలువలు, మంచి అలవాట్లు బాల్యంలోనే చొప్పించాలని తెలియజేసారు. స్ఫూర్తి కుటుంబం-ట్రస్ట్ ద్వారా మానవత్వాన్ని ప్రచారించడం హర్షించదగ్గర విషయమని కొనియాడారు. శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు సుమారు నాలుగు పదుల గ్రంథాలు రచించారు. మనిషి, మానవ సమాజానికి సంబంధించి అన్ని విషయాలు, అలాగే ఆధ్యాత్మిక సంబందిత విషయాలు, సాధన విధానాలు ఎన్నో పొందు పరచారు. వారందించిన ఆ జ్ఞానభండాగారాన్ని, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభా కార్యక్రమాల ద్వారా మానవజాతికి అందిస్తున్నారు. మనిషి, మనసు, జీవితం, కుటుంబం, సమాజం, నేటి బాలల పట్ల కుటుంబ సమాజ బాధ్యత, ప్రాక్టికల్ ఫిలాసఫీ, రిలీజియస్ హ్యూమానిటీ అనే అంశాలపై సభికులు ఉపన్యసించారు. మానవత్వం ఆచరణలో తీసుకురావాలని, ప్రతి మనిషి సాటి మనిషిని, మనిషిగ గుర్తుంచి, గౌరవించడం మానవత్వం అని, దాన్ని ఆచరణలో నిరూపించు కోవాలని, మానవత్వ సమాజ స్థాపన అనే మహా యజ్ఞం కొరకు అందరూ భాగస్వామ్యం కావాలని ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆళ్ళ రాజేష్ గారు పిలుపునిచ్చారు. మనిషిలో పశుత్వం, క్రూరత్వంతో పెరిగి, మానవజాతి మనుగడకే ప్రమాదం పొంచి వున్న నేటి సమాజంలో, మనిషిలో మానవత్వం పెంపొందించాలనీ, సమాజంలో ఆత్మీయత స్థాపన జరగాలనేది శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశయమని, డిప్యూటీ సివిల్ సర్జన్ డా. రామారావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు డా. బి. వెంకటేశ్వర్లు, రిటైర్డ్ స్కిన్ స్పెషలిస్ట్ డా. విమల, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ గోపాల్, జె. వెంకటేశ్వరరావు, జోనల్ ఇంచార్జి శ్రీ కె. వెంకటేశ్ తదితరులు విచ్చేసి సభనుద్దేశించి మాట్లాడారు.

# భగవాన్ దాస్ 95 వ జయంతి

**సందర్భంగా భూమి పేదలదే"కార్మికుడే రాజు"**

**అనే నినాదాలను ప్రాక్టికల్గా చూపించిన నాయకుడు భగవాన్ దాస్**

**వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**

**తొలి సమయం వరంగల్ జూన్ 8**
95 వ జయంతి సందర్భంగా భగవాన్ దాస్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,బి.ఆర్. భగవాన్ దాస్ జయంతి సందర్భంగా హనుమకొండలోని అశోక జంక్షన్ వద్ద ఉన్న బి.ఆర్ భగవాన్ దాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య మరియు వారి కుటుంబ సభ్యులు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గొప్ప కమ్యూనిస్టు నాయకుడు, ట్రేడ్ యూనియన్ ఉద్యమ కారుడు బి.ఆర్. భగవాన్ దాస్ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాం.భగవాన్ దాస్ స్వతహాగా ప్రజల సమస్యల పట్ల గాఢమైన చైతన్యం కలిగిన నాయకులు. ఆయన ఉద్యమ జీవితం ఒక ప్రజాస్వామ్యపరమైన ఆశయం కోసం సాగిన నడక. వత్తులు, %హా×జ%, బ్యాంకింగ్ రంగాల కార్మికులకు మద్దతుగా ఆయన పోరాటాలు చేసిన విధానం అందరికీ ఆదర్శప్రాయంగా,
నిలిచిందన్నారు.భగవాన్ దాస్ ట్రేడ్ యూనియన్ ఉద్యమాల్లో తలమానికంగా నిలిచారని ,కార్మికుల కనీస వేతనాలు, భద్రతా నిబంధనలు, సేవా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు అనేక కార్మికుల జీవన ప్రమాణాలను మార్చాయని తెలిపారు.ఆయన ఉద్యమాల్లో ప్రజల సమస్యల పట్ల స్పష్టత ఉండేదని. కమ్యూనిజం యొక్క నిజమైన అర్థాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన నిరంతర కృషి చేశారు. "భూమి పేదలదే", "కార్మికుడే రాజు" అనే నినాదాలను ప్రాక్టికల్ గా చూపించిన నాయకుడు భగవాన్ దాస్.ఆయన కుమారుడు బి.ఆర్. లెనిన్ కూడా పితామహుని మార్గంలో కొనసాగుతున్నారు. వామపక్ష ఆలోచనలతో జర్నలిజంలో, ప్రజాసేవలో



చురుకుగా ఉన్నారన్నారు.భగవాన్ దాస్ జీవితమే ఓ పాఠశాల. ఆయన చూపిన మార్గం ఇప్పటికీ ప్రజల సమస్యలపై ఎలా స్పందించాలో తెలియజేస్తోంది అని అన్నారు.ఆయన సేవలను గుర్తించుకోవడం మాత్రమే కాదు, ఆ సేవల దిశగా మనం ముందుకు సాగడమే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,యువజన నాయకులు తోట పవన్ మరియు భగవాన్ దాస్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రజా భవన్లో లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమం

**కాజీపేటకు చెందిన 100 మంది కార్మికులకు లేబర్ కార్డులు**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ**



**తొలి సమయం వరంగల్ జూన్ 8**
హనుమకొండ బాలసముద్రంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) లో శుక్రవారం రోజు కాజీపేటకు చెందిన 100 మంది కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వారి అల్లుడు విష్ణు రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని లేబర్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ:లేబర్ కార్డు కార్మికుల హక్కులను రక్షించే అమూల్యమైన పత్రం అని పేర్కొన్నారు.ఈ కార్డుతో వారు ప్రభుత్వం నుండి అందించే వైద్య సేవలు, పింఛన్లు, భవిష్యత్ నిధులు, పిల్లల విద్యా సహాయాలు, బీమా ప్రయోజనాలు వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హులవుతారని తెలిపారు.ఇంకా ఇతర ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో కూడా లేబర్ కార్డు ఎంతో ఉపయోగకరం గుర్తు చేశారు."ప్రతి అర్హుడికి లేబర్ కార్డు అందే వరకు మా పరిపాలన కొనసాగు తుందని,కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు బండి రాజేందర్, కసబోయిన జనార్ధన్, క్రాంతి భరత్,కొండ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రముఖులతో దివంగత ఎమ్మెల్యే మాగంటి అంతిమయాత్రలో పాల్గొన్న ఎంపి రవిచంద్ర

**పాడే మోసి నివాళులర్పించిన కేటీఆర్,హరీష్ రావు,రవిచంద్ర**

**తొలి సమయం వరంగల్ జూన్ 8**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు కే.టీ.రామారావు, తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంతిమయాత్రలో పాల్గొని అంత్యక్రియలకు హాజరయ్యారు.మాదాపూర్ డాక్టర్స్ కాలనీలోని గోపీనాథ్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర మాదాపూర్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్,ఫిల్మ్ నగర్ మీదుగా మహా ప్రస్థానం చేరుకుంది.ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు తదితరులతో కలిసి గోపీనాథ్ పార్థివదేహాన్ని ఉంచిన పాడేను కొంత దూరం మోసి ఘనంగా నివాళు లర్పించారు.స్వర్గీయ గోపీనాథ్ అంతిమయాత్రలో ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, మల్లారెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్ రెడ్డి, మాణిక్ రావులతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు,



బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓరుగల్లులో భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత సదస్సు




**తొలి సమయం వరంగల్ జూన్ 8:**
భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే వర్క్ షాప్ (సదస్సు)ను స్థానిక వాగ్దేవి కాలేజ్, హనుమకొండలో తెలంగాణ ప్రాంత అధ్యక్షులు నాగ శేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత కార్యదర్శి శివరామకృష్ణ,కోశాధికారి మాధవి లత, సౌత్ రీజినల్ జనరల్ సెక్రెటరీ పురుషోత్తం శాస్త్రి, సౌత్ రీజినల్ జాయింట్ సెక్రెటరీ ఈడీ నాగరాజు, రీజినల్ సెక్రటరీ సంస్కార్ నల్సాని ప్రభాకర్ రెడ్డి, సేవా ప్రాజెక్టు కన్వీనర్ వివి నాగేందర్,ఓరుగల్లు శాఖ అధ్యక్షులు సుధీర్ కుమార్, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, మానుకోట శాఖ అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు, కార్యదర్శి వోబ్బిలి శెట్టి రామకృష్ణ, కోశాధికారి జై ప్రకాష్ లోయ, మహిళా ప్రముఖ్ కవిత సుమారు 70 మంది సభ్యులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి ని విజయవంతం చేద్దాం

**ప్రభుత్వ పాఠశాల గొప్పతనాన్ని చాటుదాం**

**సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ యూత్ ప్రెసిడెంట్ వరిపెల్లి అనిల్ కుమార్**

**తొలి సమయం,దంతాలపెల్లి టౌన్ జూన్ 8:**



ఏటికేటా ప్రభుత్వ పాఠశాలల మనుగడ ఆత్మరక్షణలో పడుతోందని సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ యూత్ ప్రెసిడెంట్ వరిపెల్లి అనిల్ కుమార్ అన్నారు.. ప్రభుత్వ స్కూల్ గొప్ప తనాన్ని తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసం కలిగించడానికి చేస్తున్న కార్యక్రమమే మన ఊరు మన బడి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులకు సహకరిస్తూ విజయవంతం చేయాలని అన్నారు,విద్యార్థులకు చదువుతో పాటు, క్రీడలు ఆట పాట సామాజిక, సాంస్కృతిక అవగాహన కేవలం ప్రభుత్వ బళ్ళలోనే వస్తుందని కుండబద్దలు కొట్టారు, చదువులు, సర్టిఫికెట్స్ ఉద్యోగానికి పరిమితం అయ్యేదే ప్రవేట్ విద్యా విధానం అన్నారుప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అందరికీ సమానమైన న్యాయమైన విద్య లభిస్తుంది అన్నారు. దేశంలో ఉన్న అనేక గొప్ప రాజకీయ నాయకులు మరి అధికారులు ప్రభుత్వ బడుల్లోనే చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు.. అందుకే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి



**తొలి సమయం వరంగల్ జూన్ 8**
వరంగల్ లోని శుభం గార్డెన్స్ లో 19 వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత- భాస్కర్ కుమారుడు శ్రీకాంత్-శ్రీ నవ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు నూతన వస్త్రాలు బహుకరించి నిండు మనసుతో ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 13 డివిజన్లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ



**తొలి సమయం వరంగల్ జూన్ 8**
హనుమకొండ అంబేద్కర్ భవన్ లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చేతుల మీదుగా సోమవారం ఉదయం పది గంటలకు నిర్వహిస్తున్నట్లు జిడబ్ల్యూఎంసి అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.
మహానగరపాలక సంస్థ 13 డివిజన్ల పరిధిలోని 750 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేయనున్నారని, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, నగర మేయర్, కమిషనర్ హౌసింగ్ శాఖ పిడి తదితర అధికారులు పాల్గొనట్లు జిడబ్ల్యూఎంసి అధికారులు ప్రకటనలో వెల్లడించారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల

## వరంగల్ తూర్పు కళాశాలలో 2025-2026 విద్యాసంవత్సరానికై అడ్మిషన్లు ప్రారంభం



**తొలి సమయం వరంగల్ జూన్ 8**
తెలంగాణ గురుకుల మహిళ డిగ్రి వరంగల్ తూర్పు కళాశాలలో అడ్మిషన్ల ప్రారంభం గురించి వరంగల్ తూర్పు కళాశాల ప్రిన్సిపల్ డా? %ఎ%. రాధిక తెలియజేస్తూ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ( %ు+టాఔ=ణజఔ%) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 28 టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి డబ్ల్యూ మహిళ డిగ్రీ కళాశాలలో 2025 – 26 విద్యా సంవత్సరానికి గాను బిఏ బీకాం బీఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. డిగ్రీలో అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహించిన ఇంటర్మీడియట పరీక్ష 2025లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల వార్షిక ఆదాయం 1,50,000 కి మించ కూడదు ,పట్టణ ప్రాంతాల అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం రెండు లక్షలకు మించరాదు. వరంగల్ తూర్పు డిగ్రి కళాశాలలోని గ్రూపుల వివరాలు%B.Sc (MPC)B.Sc (MStCs)B.Sc ( BZC )B.Sc ( MbZC)B.A ( H.E.P)B. Com(Computer Applications )B.com( Business Analytics)% పైన తెలిపిన గ్రూపులలో అడ్మిషన్ పొందుటకు దరఖాస్తు పత్రాలను నాయుడు పెట్రోల్ పంప్ సమీపమందు గల వరంగల్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో నేరుగా సమర్పించాలి. దరఖాస్తులు స్వీకరించేందుకు చివరి తేదీ 23/ 6/ 2025 దరఖాస్తు తో పాటు జత చేయవలసిన పత్రాలుపదవ తరగతి మార్కుల మెమోఇంటర్ మార్కుల మెమో 1/1 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రంకుల ధ్రువీకరణ పత్రం5 పాస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలుపైన తెలిపిన గ్రూపులలో చేరుటకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు త్వరగా రావాలని వరంగల్ తూర్పు కళాశాల ప్రిన్సిపల్ డా? . రాధిక తెలియజేసారు. సంప్రదించవలసిన నెంబర్లు 7995010683 7702676584

# అధిక దిగుబడికి వరినీ ముందుగా సాగు చేయాలి

## సంధ్యారాణి అదనపు జిల్లా కలెక్టర్

**తొలి సమయం వరంగల్ జూన్ 8**
మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా నర్సంపేట మండలంలోని ముద్దంపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ శ్రీమతి సంధ్యా రాణి ముఖ్య అతిథిగా పాల్గొని వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్లు మరియు చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు. మెట్ట పంటల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. శ్రీధర్ ప్రభుత్వ పథకాలు, ఎండా బీడు భూముల్లో సాగు చేయదగిన పంటలు, నీరు తక్కువ ఉన్న భూమిల్లలో నీటి కుంటల ప్రాముఖ్యత, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సేద్యం ద్వారా నీటి సమర్థవంతమైన వినియోగం గురించి వివరించారు. అధిక నీటిని వినియోగించే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచించారు. కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. రాజు వికసిత్ కృషి సంకల్ప్ యాత్ర యొక్క ముఖ్య లక్ష్యాలు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు, కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిగించారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ఖరీఫ్ సీజన్‌లో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి రకాల వివరాలతో పాటు, శాస్వత సాగు కోసం రైతులు వ్యవస్థాత్మకంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం రైతుల్లో శాస్త్రీయ



అవగాహనను పెంపొందిస్తూ, సమగ్ర వ్యవసాయ విధానాల అమలుకు మార్గం వేసింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకన్న, డా. వీరన్న, అసిటెంట్ డైరెక్ట్ ఆఫ్ అగ్రికల్చర్ నర్సంపేట డా. దామోదర రెడ్డి, వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్అండ్ బి రోడ్డు నిర్లక్ష్యపు పనుల వల్ల విద్యార్థిని మృతి

## నిర్లక్ష్యపు డ్రైవింగ్ టిప్పర్ డ్రైవర్ - ప్రమాదపు సూచికలేకుండా వర్క్


**తొలి సమయం తొర్రూరు జూన్8**
పెద్ద వంగర మండలం బాపూజీ తండా చెందిన జటో తిందుమతి తండ్రి సోమన్న వయసు 11 సంవత్సరాలు క్రిష్టి తండా కు చెందిన పాప ఇంటి వద్దనే ఈరోజు ఉదయం సైకిల్ మీద తండా శివారులో నేషనల్ హైవే 930 సర్వీసు రోడ్డు మీద గుడి వద్దకు వెళు



తుండగా తన వెనుక వైపు నుండి ఐచర్ టిప్పర్ నెంబర్ టీఎస్ జీరో సెవెన్ యు ఎం 9064 గల దానిని డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ తనని ఢీ కొట్టి పోనేవగా పాప తలకు బలమైన దెబ్బ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది వెంటనే అటుగా వెళుతున్న తండవాసులైన జాటోత్ భాస్కర్ తండ్రి మంగ్ల మరియు జాటో దేవా తండ్రి సుర టిప్పర్ నాభి డ్రైవర్ని పట్టుకొని వివరాలను తన పేరు కాందిర్ రావాలని తండ్రి మధు వయసు 55 సంవత్సరాలు అని తెలిపాడు వెంటనే భాస్కర్ ఫోన్ చేసి తెలుపగా నేను మరి నా కుటుంబ సభ్యులు అక్కడి చేరుకొని చూడగా నా కూతురు ఇందుమతి అప్పటికే చనిపోయినది కావున టిప్పర్ వాహనాన్ని అతి వేగంగా జాగ్రత్తగా నడిపిన నా కూతురు చావుకి కారణమైన వ్యక్తిపై చర్య తీసుకోవాల్సిందిగా మరియు ఆర్ అండ్ బి రోడ్లు వారు నిర్వహిస్తున్న పనులను అజాగ్రత్తగా చేయడం వలన నా యొక్క కూతురు చనిపోయిందని వాపోయాడు చావుకు కారణమైన టిప్పర్ డ్రైవర్ను మరియు ఆర్ అండ్ బి రోడ్డు ఆ జాగ్రత్తగా చేయడం వలనే చనిపోయిందని తెలిపారు కావున స్థానిక పోలీస్ స్టేషన్ పెదవంగర ఎస్సై ఎనిమిది ఆరు 25 ఉదయం 9 గంటల ప్రాంతాన పిటిషన్ ఇవ్వడం జరిగింది

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరం కనకయ్య తుంబూరు దయాకర్ రెడ్డి

## పెళ్లి వేడుకలో రాంరెడ్డి గోపాల్ రెడ్డి మల్లిబాబు యాదవ్



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 08.**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన జిల్లా ఎస్.టి నాయకులు, మాజీ సర్పంచ్ నరసింహ నాయక్,– కస్తూరిబాయ్ ల కుమారుడు వినయ్ –ఇందు ( కామేపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ధారావత్ కృష్ణ, లక్ష్మి ల కుమార్తె ) న వివాహం స్థానిక కళ్యాణమండపంలో వైభవంగా జరిగింది. వివాహం సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని నూతన వధూవరులను కలకాలం సుఖ దాంపత్యంతో కలిసి మెలిసి జీవించగలరని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడికి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కొద్దిసేపు ముచ్చటించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి పథకం దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేటట్లుగా జరుగుతుందని, ఇప్పుడు ప్రవేశపెట్టిన భూభారతి చట్ట మును ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని, దీనివల్ల రైతులకు కౌలుదారులకు, వార సత్వ హక్కు ఉన్నవారికి శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, మద్దినేనిరమేష్ బా బు, గుంటుపల్లి శోభన్ బాబు మాగం వెంకటేశ్వర్లు, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్, బండి ఉపేందర్ బండి లక్ష్మీనర్సు, ఎస్.కె పాషా, తొండల ముత్తయ్య, పరిమిశెట్టి సాంబయ్య బాదావత్ నాగరాజు, భూక్య నాగేంద్రబాబు, శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, పల్లె వెంకట రాములు, చింతల వెంకయ్య, తురక బిక్షం, గుగులోతు రవి, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య, పైడిపల్లి రాములు వల్లంకొండ బ్రహ్మం అంబడిపూడి సత్యం సామినేని మోహన్ రావు, బొమ్మగా అనిపిచ్చయ్య అనంతుల శ్రీను దేరంగుల తిరపయ్య మరియు బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి పట్ల ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి

**తొలి సమయం వరంగల్ జూన్ 8**



బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాగంటి గోపీనాథ్ ను ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతుండగా మృతి చెందినట్లు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. గోపినాథ్ మృతి పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని అన్నారు. మాగంటి గోపినాథ్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.

# జూన్, జులై, ఆగస్టు రేషన్ బియ్యం సరఫరా కోసం ప్రభుత్వఆదేశం

**తొలి సమయం, మహబూబాబాద్ జూన్ 8:**
జూన్ జులై ఆగస్టు మూడు నెలల రేషన్ బియ్యం ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. కావున రేషన్ కార్డు దారులకు జూన్ మాసంలో మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వబడును. కావున రేషన్ కార్డుదారులు గమనించగలరని సంబంధిత సివిల్ సప్లై అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ వరకు మాత్రమే రేషన్ బియ్యం ఇవ్వబడును అనే తప్పుడు వార్త ప్రచారం జరుగుతుంది. అట్టి వార్త ఆవాస్తవం అన్నారు, జూన్ 30 వరకు రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు.

# దంతాలపల్లి అంబేద్కర్ సెంటర్లో సంబరాలు

## దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 7**



దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రాంచంద్రు నాయక్ నియమితులైన సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మండలంలోని జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజు బిడ్డ వాకిటి శ్రీహరికి పట్టం

## షాద్ నగర్ కాంగ్రెస్ నాయకుడు రాయికల్ శ్రీనివాస్

సర్పంచ్ స్థాయి నుండి మంత్రి స్థాయి వరకు ఎదిగిన ముదిరాజుల ముద్దుబిడ్డ మంత్రి వాకిటి శ్రీహరికి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం రాయికల్ శ్రీనివాస్ హర్షం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ప్రాధాన్యతనిస్తూ ముఖ్యంగా ముదిరాజుల పట్ల ఎంతో గౌరవంగా మంత్రి పదవిని కేటాయించి వారికి గౌరవం ఇవ్వడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి ఎంతో మంచి ఆత్మీయ మిత్రులందరికీ కాంగ్రెస్ పార్టీలో ఒక గొప్ప కార్యకర్తగా ఎదిగి నేడు మంత్రి స్థాయికి ఎదిగిన ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి అని కొనియాడారు. శ్రీహరికి మంత్రి పదవి రావడం ముదిరాజు యావత్తు జాతిని గౌరవించడమేనని పేర్కొన్నారు. శ్రీహరిని మంత్రిని చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరఫున రాయికల్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

# ముదిరాజ్ ముద్దుబిడ్డకు మంత్రి పదవి

## కొత్తూరు మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డి హర్షం

## సర్పంచ్ నుంచి మంత్రి వరకు.. వాకిటి శ్రీహరి

మంత్రి శ్రీహరిని సన్మానించిన కొత్తూరు మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డి వాకిటి శ్రీహరిది స్థానికంగా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబమని కాంగ్రెస్ ప్రభుత్వంలో ముదిరాజులకు సామాజిక న్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో పాలమూరు ఉమ్మడి జిల్లాకు చెందిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావడం గొప్ప విషయమని షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల మాజీ జెడ్పిటిసి సీనియర్ కాంగ్రెస్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మంత్రిగా వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేయడంతో మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆయనను ప్రత్యేకంగా కలుసుకొని పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించారు. తన ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి గురించి మామిడి శ్యాంసుందర్ రెడ్డి వివరిస్తూ.. వాకిటి నర్సింహులు, రాములమ్మకు ఎనిమిది మంది సంతానంలో వాకిటి శ్రీహరి ఒకరనీ డిగ్రీ వరకు చదివిన ఆయనది స్థానికంగా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబమని ఇక మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాజకీయ ప్రస్థానం చాలా ఆసక్తికరంగా సాగుతూ వచ్చిందనీ సర్పంచ్‌గా ప్రస్థానం ప్రారంభించి, నేడు రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారన్నారు. 1995 నుండి కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభమై సుదీర్ఘంగా నేటికీ 28 సంవత్సరాలుగా నిఖార్సైన కాంగ్రెస్ వాదిగా కొనసాగుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, పార్టీకి వీర విధేయులుగా పనిచేస్తూ ఏకంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆశీస్సులు కలిగిన నేతగా ఎదిగాడనీ శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక 2001 –2006 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుండి మక్తల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేసి తొలి అవకాశంలోనే గెలుపొందారనీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అత్యధిక మెజార్టీ సాధించి రికార్డు సృష్టించారనీ అంతేకాకుండా అదే సంవత్సరంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడిగా కొనసాగారనారు. 2006–2011 సంవత్సరంలో స్థానిక సంస్థల మండల పరిషత్ ఎన్నికల్లో దాసర్ పల్లి గ్రామం నుండి ఎంపీటీసీగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో చరిత్ర సృష్టించారనీ 2014–2018 సంవత్సరంలో మక్తల్ మండలం నుండి స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారనీ తెలంగాణ రాష్ట్రంలో జెడ్పీటీసీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీ సాధించిన రికార్డు సృష్టించాడన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- మళ్లీ తిరిగిరాని రోజులు

- నెమరు వేసుకున్న మరుపురాని ఆ చిన్ననాటి జ్ఞాపకాలు - దాశరథి హైస్కూల్1988-1998 బ్యాచ్ హుస్నాబాద్





**హుస్నాబాద్, జూన్ 08**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో లో అక్కన్నపేట రోడ్డు స్తూపం పక్కన దుర్గా కన్వెన్షన్ లో 8-6-2025 ఆదివారం రోజున 1988-1998 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం గొప్పగా నిర్వహించడం జరిగింది. స్నేహానికన్న మిన్న ఈ లోకాన ఏదీ లేదురా! దోస్త్ మేరా దోస్త్ అనే విధంగా ఈ కార్యక్రమంలో బాలురు బాలికలు వారి వారి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకున్నారు. ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికారు. స్నేహితులు ఒకరిని ఒకరు చూసిన 27 సంవత్సరాల తర్వాత కలిసినందుకు కళ్ళల్లో ఆనంద భాష్పాలతో ఒకరిని ఒకరు ఆలింగణం చేసుకొని సంతోషపడ్డారు. ఒక్కసారిగా ఉపాధ్యాయులు చిన్ననాటి ఆ చిన్న ఆ పిల్లలు ఎంత ఎత్తుగా ఎదిగిన తీరును ఉన్నత స్థాయిలో చూసి ఆనందంతో కన్నీటి పర్వంతమయ్యారు.చిన్ననాటి మధుర క్షణాలు గుర్తుకు తెచ్చుకుంటూ వారు చేసిన చిలిపి తొంటరి పనులను ఒక్కరికి ఒకరు మనసు విప్పి మాట్లాడుకుంటూ ఉపాధ్యాయులు చెప్పిన ఆనాటి గొప్ప మాటలను ఈరోజు అవి మాకు బాటలుగా నిలిచాయని మాకు అదే స్ఫూర్తిదాయకమని ఒకరిని ఒకరు కొనియాడారు.ఒకరిని ఒకరు కొట్టుకున్న రోజులు ఒకరి పుస్తకాలు ఒకరు తీసుకున్నా యి పుస్తకాల సంచుల్లో చింపిన పేపర్లు,పెన్సిళ్లు, ఎరేజర్లు ఎత్తుకుపోయి జ్ఞాపకం.ఒకరు బ్యాగులో నుంచి ఇంకోరు బ్యాగులో దాచిన బుక్కులు, పుస్తకాల పేజీ మధ్యలో నెమలీకలు పిల్లలు,మెరుగు మహేందర్ ఇంటి దగ్గర టిఫిన్ బాక్స్ తినడాలు, ఎక్కాలు చెప్పే లైన్లో పదో ఎక్కం వచ్చే లైన్ నిలబడడం, గోదాం గడ్డ పరికి పండ్లు రూపాయికి దోషడు,రాజుగా నీ బి ఎస్ ఎల్ ఆర్ సైకిల్ మీద బస్టాండ్ దాకా రోజు దిగబెట్టేవాడు, లావణ్య,సుమలత, అనురాధ అనిత, పుస్తకాలు తీసుకెళ్లి కాపీలు కొట్టడాలు, దామోదర్ సార్ చూస్తాడని ఆఫీసు వెనక గోడ దూకి క్లాస్ రూమ్ లోకి పోవడం, ప్రసాద్ సార్ కూతురు టీనా పాపతో ఆడుకోవడం, జెండా గద్దె, గ్లోబు, బాదాము చెట్టు కాయలు, దాశరథి స్కూల్లో పరీక్షలు అనగానే ముందే ఇసుకలో దాచిపెట్టిన చిట్టీలు, ఏడవ తరగతిలో ఒక చిన్న విషాదం స్నేహితురాలి మరణం, రవి కొక్కో ఆటలు,శ్రీహరి సార్ తో డ్రాయింగ్ లంటూ ఆవుల శ్రీను గాడు, స్వాతి చెప్పే ఈటీవీ లో స్నేహ సీరియల్ కథలు, కిరణ్ గాడి చాయ్ హెూటల్లో సాయంత్రం మీటింగులు, మహేందర్ వాళ్ల అమ్మ కోడిగుడ్లు విసిరేసి పరుగు పరుగున వచ్చి కొడుకుని ఎలా కొడతావని ఉపాధ్యాయులతో ఆ గొడవపడ్డ రోజులు. తుదీశ్వాస ఉన్నంతవరకు చెరిగిపోని ముద్రలు. మరెన్నో ఆ చిన్ననాటి మధుర క్షణాలు మళ్ళీ రావంటూ ఒకరిని ఒకరు చెప్పుకుంటూ ఉండిపోయారు. ఇక ముందు ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం కలిసికట్టుగా ఒకే త్రాటిపై నడుస్తూ వారికి సహాయం చేయాలని అండగా నిలబడి ఉండాలని స్నేహితులు ప్రతిజ్ఞ చేశారు. తమను మధ్యలోనే విడిచిపెట్టి వెళ్లిన ప్రాణ స్నేహితులను గుర్తు చేసుకుంటూ కొద్దిసేపు మౌనం పాటించారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులను గడిచిన రోజులను ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు,కుటుంబ పరిస్థితులు జీవనోపాధి గురించి ఒకరిని ఒకరు పలకరించుకున్నారు. ఎవరి సమస్య అయినా సరే అది మన సమస్యగా తీసుకోవాలని. హితం కోరే స్నేహితులు కలిశారు.అంటే చేయలేని సాధించలేనిది ఏది లేదు. స్నేహితుడు అంటే ఒక భరోసా, ఒక నమ్మకం, ఒక ధైర్యం, కుటుంబ సభ్యులతో చెప్పలేనిది ఒక స్నేహితుడితోనే పంచుకుంటాడు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకూడదు అని దాశరథి హెడ్మాస్టర్ దామోదర్ రెడ్డి సార్, ఉపాధ్యాయులు కోరారు. కుటుంబ సమస్యలు ఉద్యోగాలు, బిజీ బిజీ జీవితంలోనూ అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు వారి అనుభవాలను పిల్లలతో జరిగిన ఆ రోజులను పంచుకున్నారు.కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఉపాధ్యాయులను ఫోటో ఫ్రేమ్ బహుకరించి షీల్డ్ శాల్వలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దాశరథి హెడ్ మాస్టర్ దామోదర్ రెడ్డి సార్, ఉపాధ్యాయులు విజయ్, దామోదర్,కవ్వ తిరుపతి, ఓదెలు, పద్మారావు, ప్రసాద్, రవీంద్ర, శ్రీహరి, శ్రీనివాస్,కవిత, విద్యార్థులు లలిత, లావణ్య, రోజా,కాశ వేణి సుమలత, ఐలేని సుమలత, అనురాధ, మంజుల, గూడ అనిత, రేణుక, రజిత,శారద, స్వాతి, వెల్దండి స్వరూప, కౌసల్య, జమున, చామంతుల మహేందర్, భానుచందర్, బోడ రవి, చిన్ని, ఐలేష్, ఆవుల శ్రీనివాస్, డి. శంకర్, పూదరి సంపత్, పాలి సంజీవ్, పరశురాములు, పచ్చిమట్ల రమేష్, నవీన్ సింగ్, అందే రవి,నన్నే నరేష్, రాజు నాయక్, రాజమల్లు, ముక్కెర రమేష్, కొండ బత్తిని కిరణ్, మడప రాజిరెడ్డి, మ్యాన మహేందర్, మెరుగు మహేందర్, లక్ష్మణ్, శంకర్, మాటూరి సదానందం, కాశి వేణి రమేష్, పోరండ్ల శ్రీనివాస్, బానోతు శ్రీనివాస్, ప్రతాపగిరి శ్రీనివాస్, గుంటుపల్లి శ్రీశైలం, స్టాలిన్,బూరుగు సదానందం, జవహర్, ఈర్షద్ మహమ్మద్, గోనెల మధుకర్, తదితరులు పాల్గొన్నారు.




# ఇంఫార్మర్ నెపంతో గ్రామస్తుని హత్య

**చర్ల, జూన్ 08**



తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లాలో నక్సల్ ప్రభావిత జాగర్గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు మాద్వి హిద్మా స్వస్థలమైన పూర్వర్తిలో నక్సలైట్లు పదునైన ఆయుధంతో ఒక గ్రామస్థుడిని చంపారు. మృతుడిని పూవర్తి గ్రామానికి చెందిన పటేల్‌గా బోడ్కె రామ గా గుర్తించారు. నిన్న రాత్రి దాదాపు 10 నుంచి 15 మంది నక్సలైట్లు గ్రామంలోకి చొరబడి గ్రామస్థుడిని ఇంటి నుంచి బయటకు లాగి దాడి చేశారు. ఈ ఘటనలో గ్రామస్థుడు అక్కడికక్కడే మరణించాడు. స్థానిక వర్గాల సమాచారం ప్రకారం, మరణించిన వ్యక్తి భద్రతా దళాలకు సమాచారం అందించేవాడని నక్సలైట్లు అనుమానించారు, అందుకే వారు ఈ సంఘటనకు పాల్పడ్డారు. అయితే, హత్యకు ఖచ్చితమైన కారణాన్ని పోలీసులు ఇంకా నిర్ధారించలేదు. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, భద్రతా దళాలు సంఘటన స్థలానికి చేరుకున్నాయి . ఆ ప్రాంతంలో శోధన ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా భద్రతా దళాలకు అతిపెద్ద సవాలుగా ఉన్న మావోయిస్టు కమాండర్ మద్వి హిద్మా స్వస్థలం పూర్వర్తి గ్రామం. ఈ ప్రాంతంలో గతంలో అనేక నక్సలైట్ దాడులు ఎన్‌కౌంటర్‌లు . ప్రస్తుతం గ్రామస్తుని హత్యతో గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది.

# కేజీబీవీలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుజాత**

**చిగురు మామిడి, జూన్ 08**

చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ ఒకేషనల్ కోర్సు ప్రారంభమవుతుంది. కావున ఈ కోర్స్ బోధించుటకు అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ స్పెషలాఫీసర్ సుజాత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు చేసుకొను వారు ఇంగ్లీష్ మరియు అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ సబ్జెక్టు కలవారు అర్హులు. అలాగే సంబంధిత సబ్జెక్టులో పీజీతో పాటు బీఈడీ, యం.కాం(టాక్సిషన్) చదివి ఉండాలని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన ప్రణవ్

**హైదరాబాద్, జూన్ 08**



ఆదివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ధర్మపురి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆయన నివాసంలో కలిసి శు భాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి సమన్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణ చేసిందని రాష్ట్రంలోనైనా దేశంలోనైనా కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తుందని మరొకసారి రుజువైందని వారు అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీలో తొమ్మిదేళ్ల బాలికపై హత్యాచారం

**తమ ఇంటికి సమీపంలోని బంధువుల దగ్గరకెళ్లి ఒంటరిగా తిరిగొస్తున్న చిన్నారిపై అఘాయిత్యం**

**అదే ప్రాంతంలోని ఓ ఇంట్లో సూట్‌కేసులో లభ్యమైన మృతదేహం**



**న్యూఢిల్లీ, జూన్ 8:** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఘోరం జరిగింది. లైంగిక దాడికి గురై ప్రాణాలు కోల్పోయినతొమ్మిదేళ్ల బాలిక.. తన ఇంటికి సమీపంలోని మరో ఇంట్లోని సూట్‌కేస్‌లో శవమై కనిపించింది. న్యూఢిల్లీలోని దయాల్‌పూర్ ప్రాంతంలో శనివారం రాత్రి వెలుగు చూసిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. దయాల్‌పూర్ ప్రాంతానికి చెందిన ఓ బాలిక తమ ఇంటికి సమీపంలో నివసించే బంధువులకు ఐసు ముక్కలు ఇచ్చేందుకు శనివారం సాయంత్రం ఏడు గంటలప్పుడు వెళ్లింది. అలా వెళ్లిన బాలిక ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు బాలిక కోసం గాలించడం మొదలుపెట్టారు. సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి బాలిక వెళ్లిందని తెలియడంతో దాని తాళం పగలుగొట్టి లోపలికి వెళ్లారు. ఆ ఇంట్లోని ఓ గదిలో రక్తం మరకలతో ఉన్న ఓ సూట్‌కేసు కనిపించడంతో దానిని తెరిచి చూడగా.. బాలిక కనిపించింది. రక్త గాయాలతో సూట్‌కేసులో అపస్మారక స్థితిలో బాలికను తండ్రి హుటాహుటిన సమీపంలోని ఓ ఆస్పత్రికి తరలించగా.. బాలిక అప్పటికే మరణించిందని వైద్యులు చెప్పారు. దీనిపై బాలిక తండ్రి ఇచ్చిన సమాచారంతో ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇక, బాలిక మృతదేహం దొరికిన ఇంట్లోని వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉండగా... వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# మరణిస్తూ.. ఐదుగురికి కొత్త జీవితం

**బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాల సేకరణ**

**ఎయిర్‌లిఫ్ట్ ద్వారా ఢిల్లీకి కిడ్నీ, కార్నియా తరలింపు**

**బెంగళూరు, జూన్ 8:** బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను సేకరించిన వైద్యులు, ఐదుగురికి ప్రాణదానం చేశారు. బెంగళూరు నుంచి ఢిల్లీకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానం ద్వారా శనివారం కిడ్నీ, కార్నియాను తరలించినట్టు ఎయిర్ ఫోర్స్ అధికారి ఒకరు తెలిపారు. బెంగళూరులోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కమాండ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి బ్రెయిన్‌డెడ్ అయినట్టు డాక్టర్లు నిర్ధారించారు. బంధువుల అంగీకారంతో అతని అవయవాలను సేకరించి, ఐదుగురికి జీవితం ప్రసాదించారు. ఓ కిడ్నీ, కార్నియాను ఢిల్లీలోని మిలిటరీ ఆస్పత్రికి ఎయిర్‌లిఫ్ట్ ద్వారా తరలించారు. మరో మూత్రపిండం, కార్నియా, స్కిన్ కోయిలాను బెంగళూరులోని విక్టోరియా ఆస్పత్రికి తరలించారు. బీజీఎస్ గ్లెనిగల్ ఆస్పత్రికి కాలేయాన్ని తరలించారు. జీవన సార్థకత కర్ణాటక సంస్థ సహకారంతో అవయవాలు అవసరమైన వారికి అందించే కార్యక్రమం పూర్తి చేశారు.



# సామూహిక ఆత్మాహుతి చేసుకుంటాం

**తమ నేత విడుదలకు మైతేయీ యువకుల డిమాండ్**

**ఇంఫాల్, జూన్ 8:** భద్రతా బలగాలు, సీబీఐ అరెస్టు చేసిన అరంబాయ్ టెంగోల్(ఏటీ) నేత కరణ్ సింగ్‌ను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో సామూహికంగా ఆత్మాహుతి చేసుకుంటామంటూ మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో మైతేయీ యువకులు ఆందోళన చేపట్టారు. శనివారం రాత్రి ఇంఫాల్‌లో రోడ్లపై టైర్లను తగులబెట్టి, రాస్తారోకో చేశారు. యువకులు తమ తలలపై పెట్రోల్ చల్లుకుని, ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేసే కరణ్‌సింగ్ అదనపు ఎస్పీ మొయిరింగ్‌థమ్ అమిత్ ఇంటిపై దాడి చేసి, అతణ్ని అపహరించిన కేసులో నిందితుడు. ప్రభుత్వం కరణ్ సింగ్‌ను సస్పెండ్ చేయడంతో.. అరంబాయ్ టెంగోల్‌లో చేరారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101